

# ఘనంగా బబ్బూరి రిత్విక్ గౌడ్ ప్రథమ జన్మదిన వేడుకలు

## రిత్విక్ గౌడ్ ను ఆశీర్వదించిన మాజీ మంత్రులు

**జనగామ, డిసెంబర్ 11 (నేటి ప్రస్థానం) :** నిండు నూరేళ్లు చల్లగా ఉండుమని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ బబ్బూరి రిక్విత్ గౌడ్ ను ఆశీర్వదించారు. జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం వడ్డిచర్ల గ్రామంలోని నక్షత్ర గార్డెన్స్ లో బుధవారం బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తమ్ముడు బబ్బూరి నాగరాజు మమత పుణ్య దంపతుల కుమారుడు రిత్విక్ గౌడ్ ప్రథమ పుట్టినరోజు వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలకు రాష్ట్ర మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మరావు గౌడ్,మాజీ మంత్రి తాటికొండ రాజయ్య,ఎం.ఆర్.పి. ఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రిత్విక్ గౌడ్ ను ఆశీర్వదించారు. ఈ శుభకార్యానికి హైదరాబాదు నుండి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాండాల శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు తరలివెళ్లి బబ్బూరి రిక్విత్ గౌడ్ ను నిండు నూరేళ్లు చల్లగా ఉండుమని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్, కల్లుగీత సంఘం అధ్యక్షుడు గూడూరు మహేష్ గౌడ్,శివకుమార్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ నల్ల కృష్ణారెడ్డి, శర్బయ్య గౌడ్, వేముల బిక్షపతి గౌడ్, రాధాకృష్ణ, పవన్ కుమార్, శంకర్ చారి, శ్రీనివాస్, రక్తసంబందులు, నిలవరులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.





